# తెలుగు

# బాలభారతి

ఒకటవ తరగతి



# భారత సంవిధానము

## పార్ట్ – IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణాత్రత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టి కృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరం కృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ ఆరు నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

ప్రభుత్వ తీర్మానం క్రమ సంఖ్య : అభ్యాస్-2116/(ప్ర.క్ర.43/16) ఎస్డీ-4 తేదీ 25.4.2016 ప్రకారం స్థాపించబడిన సమన్వయ సమితి యొక్క తేదీ 08.05.2018 రోజు సమావేశంలో ఈ పాఠ్య పుస్తకమును 2018-19 విద్యాసంవత్సరం నుంచి నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.

# తెలుగు బాలభారతి

## ఒకటవ తరగతి



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411 004.

ISW8MR

మీ స్మార్ట్‌ఫోన్‌తో DIKSHA APP నుపయోగించి పాఠ్యపుస్తకం మొదటి పుటలోని QR CODE ను స్కాన్ చేసిన డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు పాఠ్యపుస్తకంలో విషయానుసారంగా ఇవ్వబడిన ఇతర QR CODE ల ద్వారా అధ్యయన-అధ్యాపనలకు ఉపయుక్తమగు దృశ్య-శ్రవణ సాహిత్యం లభిస్తుంది.

First Edition-2018
Reprint -2022
ప్రథమ ప్రచురణ-2018
పునర్ముద్రణ-2022

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ సంచాలకుల లిఖితపూర్వక అనుమతి లేనిదే ఈ పుస్తకమునందలి ఏభాగమునను ఉటంకించుటగాని లేదా పునర్ముద్రించుటగాని చేయరాదు.

తెలుగు భాషా సమితి
శ్రీమతి భమిడిపాటి శారద-అధ్యక్షులు
శ్రీమతి టి. సుశీల - సభ్యులు
శ్రీమతి ఎమ్. విద్యా బెనర్జీ - సభ్యులు
శ్రీమతి కె. అనురాధ - సభ్యులు
శ్రీ. భూమనపల్లి విజయభాస్కర్‌రెడ్డి - సభ్యులు
డా॥శ్రీమతి. తులసీ భారత్ భూషణ్ - సభ్యకార్యదర్శి

Telugu Language Committee
Smt. B. Sarada, Chair person
Smt. T. Suseela, Member
Smt. M. Vidya Benerji, Member
Smt. K. Anuradha, Member
Sri. B. Vijayabhaskar Reddy, Member
Dr. Smt. Thulasi Bharat Bhushan,
Member -Secretary

ప్రధాన సంయోజకులు
డా॥ శ్రీమతి తులసీ భారత్ భూషణ్,
విశేషాధికారిణి - తెలుగు,
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి
మరియు పాఠ్యప్రణాళిక
పరిశోధన సంస్థ, పుణే.

Co-ordination
Dr. Smt. Thulasi Bharat Bhushan
Special Officer, Telugu
Maharashtra State Text Book Bureau

అధ్యయన మండలి
శ్రీమతి. వి. రాజేశ్వరి
శ్రీ. కె. వై. కొండన్న
శ్రీమతి. ఎ. ఎస్. యాదవ్
శ్రీమతి. లక్ష్మీ ప్రసాద్ చలసాని
శ్రీ. రాజ్‌కుమార్ ముత్యాల్‌వార్
శ్రీ. మల్లేశం కృష్ణహరి బేతి

Study Group
Smt. V. Rajeshwari
Sri. K. Y. Kondanna
Smt. A. S. Yadav
Smt. Laxmi Prasad Chalasani
Sri. Rajkumar Mutyalvar
Sri. Mallesham K. Bethi

అధ్యయన మండలి ఆహ్వానిత సభ్యులు
శ్రీ. అఖిలానందం దేవులపల్లి
శ్రీ. కోడం నరసింగం
శ్రీమతి నాగలక్ష్మి కొంకతి
శ్రీమతి స్వాతి పాముల
కుమారి స్రవంతి దాసరి
కుమారి సునీత కళ్ళ

Invitees on Study Group
Sri. Akilanandam Devulpalli
Sri. Kodam Narsingam
Smt. Nagalaxmi Konkathi
Smt. Swathi Pamula
Kum. Shravanthi Dasari
Kum. Sunitha Kalla

ముఖచిత్రం
శ్రీ. ఫారుఖ్ నదాఫ్

Cover Page
Sri. Farukh Nadaf

చిత్రములు
శ్రీ. భటు బాగలే
మరియు
అట్ ప్లే డిజైన్ స్టుడియో,
నవి ముంబయి.

Illustrations
Sri. Bhatu Bagale
&
Atplay Design Studio,
Navi Mumbai.

నిర్మితి
శ్రీ. సచ్చిదానంద అఫ్లే
ముఖ్య నిర్మితి అధికారి
శ్రీ. సచిన్ మెహతా
నిర్మితి అధికారి
శ్రీ. నితిన్ వాణి
సహాయ నిర్మితి అధికారి

Production
Sri. Sachchidanand Aphale
Chief Production Officer
Sri. Sachin Mehta
Production Officer
Sri. Nitin Wani
Asst. Production Officer

ప్రకాశకులు
శ్రీ. వివేక్ ఉత్తం గోసావి
నియంత్రకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి
మరియు పాఠ్యప్రణాళిక
పరిశోధన సంస్థ, ప్రభాదేవి,
ముంబయి-25.

Publisher
Sri. Vivek Uttam Gosavi
Controller

అక్షరకూర్పు
శ్రీ. విజయకుమార్ దండె
పుణె.

Typesetting
Sri. Vijaykumar Dande,
Pune.

Paper: 70 GSM Creamwove
కాగితము :

Print Order No : 2018-19/500
ముద్రణాదేశము :

Printer: M/S. SPENTA MULTIMEDIA PVT.LTD., THANE
ముద్రణ :

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ** నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ, ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# ప్రస్తావన

ప్రియమైన బాల మిత్రులారా!

మీ అందరకీ ఒకటవ తరగతిలోకి మనఃపూర్వక స్వాగతం. ఒకటవ తరగతి తెలుగు బాలభారతి పాఠ్యపుస్తకాన్ని మీ చేతులకందించుచున్నందులకు మిక్కిలి ఆనందించుచున్నాము.

ఒకటవ తరగతి పాఠశాలవిద్యకు మొదటి మెట్టు మరియు పునాది. ఈ పునాది పటిష్టమగుటకు మీకు మన తెలుగు భాష చక్కగా మాట్లాడటం, చదవడం మరియు రాయడం రావాలి. ఇంతవరకు మీరు ఇంట్లో, ఇంటి బయట తెలుగు భాష విన్నారు, మాట్లాడారు. ఇప్పుడు మీరు తెలుగు భాషను చదవడం మరియు రాయడం నేర్చుకోవాలి. మీరు సులువుగా నేర్చుకొనుటకు ఈ పాఠ్యపుస్తకము మనోరంజకంగా, ఆనందదాయకంగా ఎక్కువ చిత్రాలతో కృత్యాధారంగా ఉండేటట్లు తయారు చేయబడింది.

ఈ పాఠ్యపుస్తకంలో చాలా అభినయ గేయాలు ఉన్నాయి. వీటిని మీరందరు కలిసి అభినయిస్తు పాడుకోండి, చాలా సరదాగా ఉంటాయి. ఇందులో కథలు కూడా ఉన్నాయి. ఈ కథలు వినడానికి చెప్పడానికి భేషుగ్గా ఉంటాయి. చిత్రాలను పరిశీలించి, ఊహించి కథలు తయారు చేయునపుడు మిత్రులకు చెప్పునపుడు మీరు బయటి ప్రపంచాన్ని మర్చిపోయి అందులో లీనమౌతారు. చిత్రాలను చూసి సంభాషిస్తూ మీ అనుభవాలను చెప్పేటప్పుడు అందరు ఆసక్తితో వింటారు.

ధ్వనులకు లిఖిత రూపాలే అక్షరాలు. పాఠం ప్రారంభంలోని పాటలను/కథలను పదే పదే వినండి. వాటిలోని ధ్వనులను అక్షరాలను గుర్తించండి. పదాల ఆటలు, సృజనాత్మకతల ద్వారా ఆడుతూ పాడుతూ నేర్చుకోండి. మన తెలుగు భాష అక్షరాలు ముత్యాల సరాలవలె ఉంటాయని ప్రసిద్ధి. కావున అక్షరాలను దిద్దండి, చక్కని దస్తూరిని అలవర్చుకోండి. వీటన్నింటిని చేయటం ద్వారా మీరు స్వయంగా అధ్యయనం చేసే అనుభవాన్ని పొందుతారు. ఈ పాఠ్యపుస్తకంలో గేయాలు, కథలు, అక్షరపాఠాలు, చిత్రకథలు మరియు ఇతర కృత్యాల కొరకు క్యు.ఆర్.కోడ్.లు ఇవ్వబడ్డాయి. వీటి ద్వారా లభించే సమాచారం మీకు చాలా ఉపయోగపడుతుంది.

ఒకటవ తరగతి పూర్తయ్యేలోపు మీరు చక్కగా మాట్లాడటం, చదవడం, రాయడం నేర్చుకుంటారు. అంతేగాక నేర్చుకున్న అక్షరాలతో జాబు కూడా వ్రాయగలగుతారు. మిత్రులారా! మీరు ఆనందంగా ఆహ్లాదంగా తెలుసుకుంటూ, నేర్చుకుంటూ గొప్ప వ్యక్తులుగా ఎదగండి. మీ అందరికి శుభాభినందనలు.


(డా. సునిల్ మగర్)

సంచాలకులు

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్య పుస్తక నిర్మితి మరియు

పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004.


పుణె

తేది : మే 16, 2018

భారతీయ సౌరమాన తేది : 26 వైశాఖం 1940






# పాఠ్యపుస్తకం గురించి...



పుట్టుక నుండియే **వినడం-చూడడం-** పిల్లలలో నేర్చుకోవడం అను ప్రక్రియ విదితమే. పిల్లలు **అనుకరించడం** ద్వారా ప్రారంభమౌతుందనే విషయం అందరికి ద్వారా మాట్లాడే, అర్థం పాఠశాలలో ప్రవేశించేటప్పటికే ఇల్లు-కుటుంబం-పరిసరాల పరిజ్ఞానం. దీనిని చేసుకొనే పరిజ్ఞానాన్ని కలిగి ఉంటారు. ఇది అనియత భాషా మీద ఉంటుంది. నియత పరిజ్ఞానంలోనికి తీసుకువెళ్ళే బాధ్యత ఉపాధ్యాయుల అను భావన ప్రస్తుత పాఠ్యపుస్తకం **'ధ్వని-దాని యొక్క సంకేతమైన అక్షరం'** పొందుటకు (కాన్సెప్ట్) ఆధారంగా విద్యార్థులు ఆశించిన అధ్యయన ఫలితాలను **'అధ్యయన-** అనుగుణంగా రూపొందిచబడినది. కావున తరువాతి పుటలో ఇచ్చిన ఆధారంగా **అధ్యాపన ప్రక్రియ-ఫలితాలు'** మరియు కిందనీయబడిన వివరణల ఈ పుస్తకమును అధ్యాపనము చేయవలసి యున్నది.




**నా బొమ్మ గీస్తా... నా పేరు రాస్తా....:** పిల్లలు పాఠశాలలోకి అడుగుపెట్టగానే గీయాలి, రాయాలి అనే ఉత్సుకతను కలిగి ఉంటారు. ఈ తరుణంలో వారిని తప్పక ప్రోత్సహించాలి. అందులో భాగంగా వారిని వారి బొమ్మను గీయమని, వారి పేరును రాయమని చెప్పి, వారి స్వీయలిపిని (గుండ్రాలు చుట్టడం, గీతలు) స్వీకరించాలి. తద్వారా బలపం/పెన్సిల్ పట్టు చిక్కించుకొని వ్రాయగలిగే **చలనాత్మక నైపుణ్యాలు (Motor Skills)** పెంపొందుతాయి. సంసిద్ధత కృత్యాలు I, II అనునవి ముందు రాబోవు వైవిధ్యభరితమైన పాఠాలలోకి ప్రవేశించుటకు ముందు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఇరువురికి పూర్వసంసిద్ధత అని చెప్పవచ్చును.



**విందాం - పాడుదాం - అభినయిద్దాం :** పాఠ్యపుస్తకంలో ఇవ్వబడిన అభినయగేయాలకు (పుటసంఖ్య: 1, 6, 9, 21, 32, 42, 48, 55, 69) మంచి బాణీలను కూర్చి, ఉపాధ్యాయులు స్వయంగా లయబద్ధంగా పాడుతూ, అభినయిస్తూ, పిల్లలచేత పాడిస్తూ అభినయింపజేయాలి. వీటిని స్వాతంత్ర్యదినోత్సవం, వార్షికోత్సవం వంటి సందర్భాలలో విద్యార్థులచే ప్రదర్శింపజేయండి.



**సంభాషణ :** పిల్లలు తమలోఉన్న ఊహాశక్తికి, మాట్లాడే భాషానైపుణ్యానికి వారికి తెలిసిన జ్ఞానాన్ని జోడించి తమ కుటుంబం, అలవాట్లు, ఇష్టాయిష్టాలను పంచుకుంటూ మాట్లాడుటకు మరియు వారి తార్కిక శక్తిని పెంచే విధంగా అనేక **'సంభాషణ చిత్రాలు'** ఇవ్వడం జరిగింది. వాటి ద్వారా విద్యార్థులు బాల్యం నుండే తమ అభిప్రాయాలను, ఆత్మస్థైర్యంతో వెల్లడించగల్గుతారు.



**మా ఊరు :** ఇది అక్షరపాఠాల సమాహార సంభాషణ చిత్రం. ఈ చిత్రం పాఠ్యపుస్తకంలోని అన్ని పాఠాలకు మూలాధారం అని చెప్పవచ్చు. పిల్లలను ఈ చిత్రాన్ని పరిశీలించమని తరువాతి పుటలో ఇచ్చిన బొమ్మలను ఈ చిత్రంలో వెతకమని, వాటి గురించి మాట్లాడమని చెప్పి ఆ పదాలను పిల్లలకు పరిచయం



చేయండి. ప్రతి పాఠం నేర్పునపుడు మా ఊరు చిత్రాన్ని గుర్తుచేయండి.
విద్యార్థులు ఉపాధ్యాయుల సహాయంతో చదవడానికి కొన్ని చిత్రాలు, చిత్రకథలు

**అనుసరణ పఠనం :** విద్యార్థులు ఉపాధ్యాయుల సహాయంతో చదవడానికి కొన్ని చిత్రాలు, చిత్రకథలు ఇవ్వడం జరిగింది. వీటిని ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకమును పిల్లలకు అభిముఖంగా ఉంచి వేలితో చూపుతూ తగిన వేగం, అంశానికి తగిన ఉచ్చారణలోని హెచ్చుతగ్గులు స్పష్టంగా తెలిసేలా చదువుతూ తమతోబాటు విద్యార్థులు అనుసరిస్తూ చదివేటట్లు చూడాలి.

**అక్షర పాఠం :** అక్షరాలను నేర్పడానికి ముందు ఆ అక్షరం వచ్చే కొన్ని పదాలను ఎంపిక చేసి, ఆ అక్షర ధ్వనులు పిల్లల మనస్సులో ముద్రించుటకు చిన్న చిన్న కథలు, గేయాలు ఇవ్వడం జరిగింది. ఉపాధ్యాయులు వాటిని పిల్లలకు పదే పదే వినిపించి, వారిచే పలికించి, ధ్వనులను గుర్తించేలా చేసి, వాటిలోని విడి ధ్వనులను ఒక్కొక్క దానిగా తీసుకొని, ఆ ధ్వనితో వచ్చే పదాలు చెప్పమని అడిగి, పదాలను రాబట్టి, వాటిని బోర్డుపై వ్రాయాలి. ఈ తరుణంలో పిల్లలకు కొంచెం అందిస్తూ (క్లూఇచ్చి) సహాయపడవచ్చు. (ఉపాధ్యాయుల సహాయార్థం పుస్తకం చివర అదనంగా పదాలు **'పదాలతోట'**లో ఇవ్వడం జరిగింది.) విద్యార్థులు వేరే ధ్వనికి సంబంధించిన పదాలను చెప్పినా వాటిని స్వీకరించి బోర్డుపై వేరేచోట వ్రాయాలి. ఇలా ధ్వని నుండి అక్షర పరిచయం చేయాలి. కొన్ని చోట్ల ఉపాధ్యాయులే కొన్ని పదాలు చెప్పి ఆ పదాలలో నేర్చుకోవలసిన అక్షర ధ్వనిని గుర్తించమనాలి. ఈ విధంగా అక్షరాలను నేర్పించాలి.

**నేను రాస్తా :** కుదురుగా, అందంగా వ్రాయటానికి ఒకటవ తరగతిలోనే పునాది పడుతుంది. ఏమి వ్రాస్తున్నాం? ఎలా వ్రాస్తున్నామనే జ్ఞానంతో లేఖనం చేయటం ఎంతేని అవసరం. కావున ఇచ్చిన సూచన ప్రకారం విద్యార్థులకు చదవుతూ వ్రాసే అలవాటు చేయాలి. ఉదా.: **'క'** కు దీర్ఘమిస్తే **'కా'**. **క** కు గుడిస్తే **'కి'** ... **క** కు సుడిస్తే **'కృ'** మొ॥

**కృత్యాలు చేద్దాం:** **విన్న-చూసిన-చదివిన** దాని కంటే చేసినది ఎక్కువగా మనస్సులో నిలిచిపోతుంది. కావున అక్షరాలను నేర్చుకునే క్రమంలో పిల్లలలో అక్షరజ్ఞానాన్ని పటిష్టం చేయుటకు వివిధ రకాలైన కృత్యాలను విద్యార్థుల యొక్క అభిరుచిని, ఆసక్తిని పెంపొందించే విధంగా ఇవ్వడం జరిగింది. ఇవేగాక అదనంగా ఉపాధ్యాయులు కూడా కృత్యాలను తయారుచేసి, పిల్లలచేత చేయించాలి.

**నేను చదువుతా (ప్రకాశ పఠనం) :** పిల్లలు చిన్న చిన్న పదాలు, వాక్యాలు ప్రకాశ పఠనం చేసి (బిగ్గరగా చదివి) స్వయంగా చదవగలిగామనే అనుభూతిని పొందుతారు. దినపత్రికలలో, పుస్తకాలలో తాము నేర్చుకున్న అక్షరాలను, పదాలను జిజ్ఞాసతో గుర్తించి ఆనందిస్తారు. కావున మీరు పాఠ్యపుస్తకంలో ఉన్నవాటినే కాకుండా మరికొంత సమాచారాన్ని పిల్లలకు అందించి వాటిని అర్థవంతంగా చదివే దిశగా తీసుకువెళ్ళాలి.

**సృజనాత్మకత :** 'పని-పాట' అన్న జాతీయం ప్రకారం పనితోపాటు కొంత మనోరంజనం తప్పనిసరి. అప్పుడే పని గుణాత్మకంగా, జోరుగా సాగుతుంది. ఇక పిల్లల విషయానికి వస్తే... బంగారు బాల్యం ఆట పాటల బాటలోనే సాగాలి. కావున ప్రతి పాఠం చివర రంగులు వేయడం, బొమ్మలు గీయడం మొదలుగాగల పిల్లలు ఇష్టంతో చేసే అంశాలు చేర్చబడ్డాయి. వీటితోబాటు మరికొన్నింటిని తప్పక చేయించగలరు.

# 1వ తరగతి – తెలుగు అధ్యయన ఫలితాలు

| అధ్యయన – ఆధ్యాపన ప్రక్రియ | అధ్యయన ఫలితాలు |
| --- | --- |
| **విద్యార్థులందరికి (విభిన్నంగా సమర్థులైన విద్యార్థులతో సహా) వ్యక్తిగతంగా, సామూహికంగా, పనిచేయుటకు అవకాశం మరియు ప్రోత్సాహం కల్పించాలి, ఎందుకనగా వారికి–**<br>• తమ భాషలో తమ భావాలను చెప్పడం, మాట్లాడుటకు తగినంత స్వేచ్ఛ మరియు అవకాశం ఉండాలి.<br>• తమ మాటలు పలకడానికి (భాషాపరమైన మరియు సాంకేతిక మాధ్యమంతో) అవకాశం మరియు ప్రోత్సాహం ఉండాలి.<br>• పిల్లలు తమ భాషలో మాట్లాడిన మాటలను తెలుగు మరియు అన్యభాషల్లో (ఏ భాషలైతే తరగతిలో ఉన్నాయో లేక ఏ భాషలో పిల్లలు తరగతి మాట్లాడుతారో ఆ భాష) వల్లెవేయుటకు అవకాశం ఉండాలి. దీనితో భాషలకు తరగతిలో సముచితమైన స్థానం లభిస్తుంది. తద్వారా పదసంపద, అభివ్యక్తీకరణ అభివృద్ధిపరచుటకు అవకాశం లభిస్తుంది.<br>• కథలు, కవితలు మొదలగునవి విని, వాటిపై చర్చించే అవకాశం కూడా ఇవ్వాలి.<br>• తెలుగులో విన్న మాటలు, కవితలు, బాల గేయాలు, కథలు మొదలగు వాటిని తమదైన పద్ధతిలో తమ భాషలో చెప్పుటకు అవకాశం కల్పించాలి.<br>• ప్రశ్నలు అడగటం మరియు తమ అభిప్రాయాలను చెప్పే అవకాశం కల్పించాలి.<br>• తరగతి లేదా పాఠశాల (పఠనమూల/గ్రంథాలయం)లో స్థాయిని బట్టి విభిన్న రకాల భాషల (పిల్లల యొక్క భాష/ఇతర భాష మొ..)లో ఆసక్తికర సాహిత్యం ఉదా– బాలసాహిత్యం, బాలల పత్రికలు, పోస్టర్లు, ఆడియోల సామగ్రి అందుబాటులో ఉంచాలి. ఈ సామాగ్రి బ్రేల్ లిపిలోను లభ్యమవ్వాలి. దృష్టిలోపం ఉన్న పిల్లలను దృష్టియందుంచుకొని కొన్ని సాహిత్యాలు పెద్దపెద్ద అక్షరాలలో కూడా ముద్రించి ఉండాలి.<br>• వివిధ రకాల కథలు, కవితలను చిత్రాల ద్వారా అంచనా (ఊహించి) వేసి చదివే అవకాశం కల్పించాలి.<br>• విభిన్న ఉద్దేశాలను దృష్టియందుంచుకొని అభ్యసించుటకు విభిన్న ప్రమాణాలకు తరగతిలో ఉచిత స్థానాన్నివ్వడానికి అవకాశం కల్పించాలి. ఉదా. ఏదేని కథలోని ఏదో ఒక విషయాన్ని శోధించుట, కథలో జరిగిన సంఘటనలను క్రమములో అమర్చుట, వాటిని లోకానుభవానికి అన్వయించి చూడగల్గుట మొదలగునవి.<br>• విన్న, చూచిన మాటలను తనకు నచ్చిన విధానంలో కాగితంపై రాయుటకు అవకాశం ఉండాలి.<br>• పిల్లలు అక్షరాల యొక్క ఆకృతులను తయారుచేయుట ప్రారంభిస్తారు. వారి అక్షరాలలో సౌందర్యము లేకున్నను వాటిని తరగతిలో స్వీకరించబడాలి.<br>• పిల్లల ద్వారా తమ అక్షరగుణితం అభ్యసించు ప్రవృత్తిని భాషనభ్యసించు ప్రక్రియలోని ఒక భాగంగా పరిగణించాలి. | **పిల్లలు –**<br>01.08.01 వివిధ ఉద్దేశాలను సాధించుటకు తమ భాష లేదా/పాఠశాలలోని మాధ్యమ భాషనుపయోగించి మాట్లాడుతారు. ఉదా. గేయాలు, కథలు, వినుట, తెలుసుకొనుటకు ప్రశ్నలు అడుగుట, స్వీయ అనుభవాలను పంచుకొనుట.<br>01.08.02 విన్న సాహిత్యం (కథలు, కవితలు మొదలగునవి) గురించి మాట్లాడుతారు. తమ అభిప్రాయాన్ని తెలుపుతారు. ప్రశ్నలు అడుగుతారు.<br>01.08.03 భాషలోని ప్రత్యేక ధ్వనులు, ప్రాసలు మరియు పదాలతో ఆడుతు ఆనందాన్ని పొందుతారు. ఉదా. పడవ, కడవ. ముద్రిత సాహిత్యం మరియు చిత్రరూపంలోని సాహిత్యం (ఉదా. చిత్రాలు, కమ్మీ చిత్రాలు) వీటి లోని భేదాలను చెప్పగలరు.<br>01.08.04 చిత్రాలలోని సూక్ష్మదర్శక విశిష్టతలను సూక్ష్మంగా పరిశీలిస్తారు.<br>01.08.05 చిత్రాలలో లేదా చిత్రమాలికలలోని వేర్వేరు సంఘటనలు, కార్యకలాపాలు మరియు పాత్రల అనుసంధానమును చూసి తెలుసు కొంటారు మరియు ప్రశంసిస్తారు.<br>01.08.06 చదివిన కథలు, గేయాలు మొదలగు వానిలో లిపి చిహ్నాలు/పదాలు/వాక్యాలను చూచి వాటి ధ్వనులను విని అర్థంచేసుకొని వాటిని గుర్తిస్తారు.<br>01.08.07 సందర్భాన్ని బట్టి చుట్టు ప్రక్కల లభించే ప్రింట్ చేయబడిన వాటి అర్థం ఉద్దేశం ఊహించ గల్గుతారు. ఉదా. చాక్లెట్ కవరుపై రాయబడిన పేరు 'టాఫీ' 'లాలీపాప్' లేదా 'చాక్లేట్' అని చెప్పడం<br>01.08.08 లిఖిత సాహిత్యంలోని అక్షరాలు, పదాలు మరియు వాక్యాలలోని ప్రమాణాలను గుర్తిస్తారు. ఉదా – 'నా పేరు విమల' ఇది ఎక్కడ రాయబడిందో చూపండి/ఇందులో 'పేరు' ఎక్కడ రాయబడింది/విమలలో 'మ' అక్షరంపై వ్రేలు ఉంచండి.<br>01.08.09 పరిచిత/అపరిచిత లిఖిత వాక్యాలలో (ఉదా – మిడ్–డే–మీల్ చార్టు, తమపేరు, తరగతి పేరు, నచ్చిన పుస్తకం పేరు మొ.) అభిరుచి చూపిస్తారు. మాట్లాడుతారు మరియు అర్థాన్ని శోధించుటలో వివిధ రకాల ఉపాయాలను ప్రయోగిస్తారు. ఉదా– కేవలం చిత్రాలు లేక చిత్రాలు మరియు అంశాల సహాయంతో ఊహించడం, పదాలను గుర్తించడం. లిఖిత అంశాలు, పూర్వపు అనుభవాలు మరియు జ్ఞానాన్ని ప్రయోగిస్తూ అంచనా వేయడం.<br>01.08.10 తెలుగు వర్ణమాలలోని అక్షరాల ఆకృతి మరియు ధ్వనిని గుర్తిస్తారు.<br>01.08.11 పాఠశాలలోపల మరియు బయట (పఠనమూల/గ్రంథాలయం) తమకు నచ్చిన పుస్తకాలను స్వయంగా ఎన్నుకొంటారు మరియు చదువుటకు ప్రయత్నిస్తారు.<br>01.08.12 లేఖనం అభ్యసించునపుడు వికాసస్థాయిని బట్టి చిత్రాలు, అడ్డు–నిలువు రేఖలు, అక్షరాల ఆకృతులు, సొంత పద్ధతిలో లేఖనం మరియు స్వ–నియంత్రిత లేఖన మాధ్యమం ద్వారా విన్నవి మరియు తమ మనసులోని ఆలోచనలను తమదైన పద్ధతిలో రాయుటకు ప్రయత్నిస్తారు.<br>01.08.13 స్వయంగా గీసిన చిత్రాల పేర్లు రాస్తారు. ఉదా – కడవ పటం గీసి దానికింద 'కుండ' అని తమ భాషలో పేరు రాయుట. |

# భారతీయ వీరులం



**విందాం - పాడుదాం - అభినయిద్దాం.**

- కీ.శే. దాశరథి రంగాచార్యులు

భారతీయ వీరులం
భరతమాత బిడ్డలం

మాతృదేశ గౌరవం
కాపాడే ధీరులం

శాంతికోరు పాపలం
సమత పెంచు బాలలం

మేము భావి పౌరులం
భరతమాత బిడ్డలం  ॥ మేము ॥



# అమల ఇల్లు

## విందాం - చిత్రాన్ని చూద్దాం - సంభాషిద్దాం.

నా పేరు అమల.
ఇది మా ఇల్లు.
నాకు పువ్వులంటే చాలా ఇష్టం.
రోజూ నాన్నతో సైకిల్‌పై బడికి వెళతాను.



IT2H1H

అనుసరణ పఠనం

# రమణ తెలివి



## విందాం - చిత్రాన్ని చూద్దాం - సంభాషిద్దాం.



నా పేరు రమణ.
ఇది నా కుక్క పిల్ల.
ఇదంటే నాకు చాలా ఇష్టం.
రోజూ బడి నుండి వచ్చాక దీనితో ఆడుతాను.





IT64PE

# నా బొమ్మ గీస్తా.... నా పేరు రాస్తా....

నా బొమ్మ.

నా పేరు.



**ముద్రలతో బొమ్మలు గీస్తా, ఆనందిస్తా.**



# నా శరీరం

అనుసరణ పఠనం

## నేనే చెబుతా.































## జతపరుస్తాం.



# వానపాట

విందాం - పాడుదాం - అభినయిద్దాం.

వానా వానా వల్లప్ప
వాకిలి తిరుగు చెల్లప్ప
తిరుగు తిరుగు తిమ్మప్ప
తిరగలేను నరసప్ప ॥వానా॥

చిటపట చినుకులు చిన్నప్ప
జలజల పారెను జాలప్ప
పడవలు చేసెను పెద్దప్ప
పడవలు వదిలెను పిన్నప్ప ॥వానా॥

వాన నీటిని వల్లప్ప
వృథా చేయకు చెల్లప్ప ॥వాన నీటిని॥



# సంసిద్ధత కృత్యాలు-1

## చిత్రాలను చూద్దాం - జతపరుద్దాం.



## చుక్కలు కలుపుదాం. తోరణం కడదాం.



ITBD35

## విందాం - చెబుదాం.

నేను రమణ పేరును ఎలా పలుకుతున్నానో వినండి. **ర... మ... ణ**

మొదట ఏ ధ్వని వినిపించింది?

మధ్యలో ఏ ధ్వని వినిపించింది?

చివర ఏ ధ్వని వినిపించింది?

ఇప్పుడు మీ పేరులోని ఒక్కొక్క ధ్వనిని వేరువేరుగా పలకండి.

- చిత్రాల పేర్లను వినండి – వాటిలోని ధ్వనులను విడివిడిగా పలకండి.




| | | |
|---|---|---|
| ప | ల | క |




| | | |
|---|---|---|
| ట | మా | ట |




| | | |
|---|---|---|
| ఉ | డ | త |




| | | |
|---|---|---|
| ప | డ | వ |

- ధ్వనులను వినండి. వాటిని కలిపి పదాలుగా చెప్పండి.

| | | |
|---|---|---|
| అ | మ | ల |

అమల

| | | |
|---|---|---|
| క | మ | ల |

కమల

| | | |
|---|---|---|
| క | డ | వ |

కడవ

| | | |
|---|---|---|
| న | ట | న |

నటన

## చిత్రాలను చూడండి. ఊహించి చెప్పండి.







# మనబడి గంట

**విందాం-పాడుదాం-అభినయిద్దాం.**





గణగణ గంట మోగగనే
బిరబిర బడిలో కెళదాము
ఆటలు ఎన్నో ఆడెదము
ఆనందంగా పాడెదము

పలక బలపం తీసుకుని
చకచక గబగబ రాసెదము
పంతులమ్మను మెప్పించే
పాఠాలెన్నో నేర్చెదము

ఫలహారాలు అన్నిటిని
పంచుకు మనము తిందాము
మరల గంట మోగగనే
ఇంటికి పరుగున వెళదాము

బడిలో నేర్చిన విషయాలు
అమ్మా నాన్నకు చెబుదాము



ITEZR2

# మా తరగతి గది

విందాం-చిత్రాన్ని చూద్దాం-సంభాషిద్దాం.





వరసలో ఉంచుదాం
చెప్పులను వరసలో ఉంచుదాం.
చెత్తను చెత్తబుట్టలో వేద్దాం.
తరగతి గదిని శుభ్రంగా ఉంచుదాం.
అద్దం
హస్తకళా వేదిక
ITK94S

# సంసిద్ధత కృత్యాలు-2

**కింది వాటిలో ఏది వేరుగా ఉందో గుర్తించండి.**



**చిత్రాలు చూడండి - చెప్పండి.**

‘ప’ ధ్వని వినిపించే చిత్రం పేరు చెప్పండి.

  

‘డ’ ధ్వని వినిపించే చిత్రం పేరు చెప్పండి.

  

‘య’ ధ్వని వినిపించే చిత్రం పేరు చెప్పండి.

  

## చూద్దాం - చెబుదాం


అమల


రమణ


పలక

## ఒకే రకమైన పదాలను జతపరుద్దాం.

| | | |
|---|---|---|
| అమల | రమణ | పలక |
| రమణ | పలక | అమల |

## వినండి - అనండి (అనుసరణ పఠనం)

ఈమె  ఇతడు  ఇది 

ఈమె అమల ఇతడు రమణ ఇది పలక

## 'క' ధ్వని వినిపించే చిత్రాల పేర్లు చెప్పండి.



# మా ఊరు

చిత్రాన్ని చూద్దాం - సంభాషిద్దాం.





# అక్షరపాఠాల చిత్రమాలిక

చిత్రాలు చూద్దాం - మా ఊరు చిత్రంలో
వెతుకుదాం - సంభాషిద్దాం.



# అ, ర, క

- కథ విందాం :

**మామయ్య అరక**

అమల మామయ్యతో పొలం వెళ్ళింది. అ ర క తో పొలం దున్నటం చూచింది. అమల కూడా అ ర క ను పట్టుకుని నడిచింది. అ ర క ను నాగలి మరియు హలం అని కూడా అంటారని మామయ్య చెప్పాడు. అ ర క కు బదులు ట్రాక్టర్ వాడవచ్చని కూడా చెప్పాడు. అమల కూడా పుల్లలతో అ ర క ను తయారుచేసింది.



**విందాం-పాడదాం**

అరక అరక అరక  
రైతన్నకు నేస్తం ఈ అరక  
చెక్కతో చేసిన చక్కని అరక  
పొలాన్ని బాగా దున్నే అరక  
భూమిని గుల్లగ చేసే అరక  
అరక అరక అరక  
రైతన్నకు నేస్తం ఈ అరక

- కింది చిత్రాన్ని చూడండి. పేరు చెప్పండి. దానిలోని ధ్వనులను విడివిడిగా పలకండి.



అ ర క

- 'అ' ధ్వనితో వచ్చే పదాలను చెప్పండి.




- 'ర' ధ్వనితో వచ్చే పదాలను చెప్పండి.
- 'క' ధ్వనితో వచ్చే పదాలను చెప్పండి.

## చుక్కలను కలుపుతూ - చదువుతూ రాస్తా.




## కృత్యాలు చేద్దాం :

'అ' అక్షరాన్ని గుర్తించి గొలుసుతో కలుపుదాం.

అ - అక్క, అన్న, అమ్మ, అవ్వ

'క' అక్షరాన్ని గుర్తించి గీత గీద్దాం.

క - కలం, అరక, కలప, వంకర, కడప

'ర' అక్షరాన్ని గుర్తించి వలయం చుడదాం.

ర - రమణి, మర, వరద, అర, చరఖా, బరమ

- పాఠంలో వచ్చిన అక్షరాలను గుర్తిద్దాం.

అ ఆ ర ప మ జ క

## సృజనాత్మకత:

- చిత్రం పేరు చెబుదాం - రంగు వేద్దాం.



- నేను చదువుతా.

అరక

అర

కరకర

IU4183

# ఆ, ట, ఒ



## విందాం - పాడుదాం - ఆడదాం :

తొక్కుడుబిళ్ళ **ఆట** నాకిష్టం
బొంగరం **ఆట** నీకిష్టం
గోళీల **ఆట** నీకిష్టం
కర్రబిళ్ళ **ఆట** నాకిష్టం
**ఆట**లు అన్నీ **ఆ**డేద్దాం
**ఆ**రోగ్యానికి నిచ్చెన వేద్దాం.

| ఆ | ట |
|---|---|

అను పదంలో ఏయే ధ్వనులు వినిపిస్తున్నాయి?

'ఆ' ధ్వనితో వచ్చే పదాలు చెప్పండి.

'ట' ధ్వనితో వచ్చే పదాలు చెప్పండి.

- కింది చిత్రాన్ని చూడండి. పేరు చెప్పండి. దానిలోని ధ్వనులను విడివిడిగా పలకండి.




| ఒ | క | టి |
|---|---|---|

- విందాం - అందాం.

ఒకటి ఒకటి ఒప్పుల కుప్ప
ఒకటి ఒకటి అందరం ఒకటి

- | ఒ | క | టి | అను పదంలో మొదటి ధ్వని ఏమిటి?

కింది పదాలు విందాం. 'ఒ' ధ్వనిని గుర్తిద్దాం.

| | | |
|---|---|---|
| ఒర | ఒడి | ఒకటువ |
| ఒట్టు | ఒడ్డు | ఒగరు |

## చుక్కలను కలుపుతూ - చదువుతూ రాస్తా.

ఆ ఆ ఆ ఆ ఆ ఆ ఆ

ట ట ట ట ట ట ట

ఒ ఒ ఒ ఒ ఒ ఒ ఒ

## కృత్యాలు చేద్దాం.

'ఆ' అక్షరాన్ని గుర్తించి వలయం చుడదాం.

ఆముదం ఆవల ఆకలి ఆవకాయ

'ట' అక్షరాన్ని గుర్తించి గొలుసుతో కలుపుదాం.

ట - టమాట టంకం కటకట పటపట

- అక్షరాలను చిత్రాలతో జతపరుద్దాం.







ఆ ఒ ట

## సృజనాత్మకత:

- చిత్రం పేరు చెబుదాం - రంగు వేద్దాం.



- నేను చదువుతా.

కటకట

టకటక

ఆట

ఒక

IUCH9Q

# ఆటలు ఆడుదాం పదండి.

- డా|| యం. హరికిషన్

**విందాం - పాడుదాం - అభినయిద్దాం.**







పదండి పదండి పదండి
ఆటలు ఆడుదాం పదండి
జారుడు బండలు జారుదాం
ఉయ్యాలలు బాగా ఊగుదాం

గాలిపటాలు ఎగరేద్దాం
కర్రాబిళ్ళా ఆడేద్దాం
గోళీలాట నేరుద్దాం
చెడుగుడు ఆట ఆడేద్దాం.

బంతిలాగా ఎగురుదాం
బొంగరంలా తిరుగుదాం
పదండి పదండి పదండి
ఆటలు ఆడుదాం పదండి.

IULSBD

# ఇ, స, ఈ, గ



## కథ విందాం - ముచ్చటిద్దాం :

సలీం, గోపి ఇ స క లో గూళ్లు కడుతున్నారు. మేరి, వనజ ఇ స క లో గవ్వలు ఏరుతున్నారు. రజియా, రమ అందరికోసం సమోసాలు కొనడానికి వెళ్ళారు. ఫేరీవాలా సమోసాల పై ఈ గ లు వాలకుండా జల్లిమూకుడు పెట్టాడు.




- చిత్రాల పేర్లు చెప్పండి. మొదట వినిపించే ధ్వనిని గుర్తించి చెప్పండి.


ఇల్లు


ఇటుక


ఇడ్లీ


సరం


సమోస


సబ్బు



ఈగ



ఈల



ఈక




గడియారం



గణపతి



గద

చుక్కలను కలుపుతూ - చదువుతూ రాస్తా.



## అక్షరాలను గుర్తించి చిత్రాలతో కలుపుదాం



| | |
|---|---|
| ఈ | |
| గ | |
| స | |
| ఇ | |
| క | |




[అక్షర చక్రాన్ని తిప్పండి. విద్యార్థిని/ని వేలుపెట్టి ఆపమనండి. ఆ అక్షరాన్ని పలకమనండి.]

### నేను చదువుతా.

ఇసక ఈగ ఈక

గరగర సరసర

### సృజనాత్మకత :

ఇసకలో నాటిన పదాలను చూద్దాం. తెలిసిన అక్షరాలను గుర్తించి ఇసకలో రాద్దాం.



# ఉ, డ, త

## వినదాం - పాడుదాం.

ఉడత ఉడత రావమ్మా
జామ చెట్టు ఎక్కమ్మా
ఉడత ఉడత రావమ్మా
పండును తెంపి ఇవ్వమ్మా
ఉడత ఉడత రావమ్మా
బుడతకు పండు ఇవ్వమ్మా



పాటలో ఎవరిని రావమ్మా అన్నారు?
దానిలోని ధ్వనులను పలకండి.

'ఉ' ధ్వని వచ్చే పదాలు చెప్పండి.
'త' ధ్వని వచ్చే పదాలు చెప్పండి.



| ఉ | డ | త |
|---|---|---|

- చిత్రాలు చూసి పేర్లు చెప్పండి. వాటిలోని 'డ' ధ్వనిని గుర్తించి చెప్పండి.


డబ్బా


డమరు


వడ


జడ

- చిత్రాలు చూసి పేర్లు చెప్పండి. వాటిలోని 'త' ధ్వనిని గుర్తించి చెప్పండి.


తల


తబల


తలగడ


తలుపు

## కృత్యాలు చేద్దాం.

'ఉ' అక్షరాన్ని తోకతో కలుపుదాం.

ఉంగరం ఉలవ ఉండ ఉతకడం ఉగాది ఉడుము.



'డ' అక్షరాన్ని తాడుతో కలుపుదాం.

గడప వడ ఊడ పడవ జడ కడవ కడప



'త' అక్షరాన్ని రిబ్బన్ తో కలుపుదాం.

తడక లత దాత వాత తలగడ తరము తల



- పదాలు చదువుతూ పూరిద్దాం.

| | | |
|---|---|---|
| అరక | ఇసక | ఈగ |
| అ.....క | ..... సక | ఈ .... |

## సృజనాత్మకత:

కింది చిత్రాన్ని చూచి మరొక చిత్రం గీద్దాం.



# అమ్మమాట



**చదవుదాం - అభినయిద్దాం.**



# ఊ, య, ల

## కథ విందాం.



అట్లతద్దినాడు లత, మేరి ఊ | య | ల ఊగారు. రాము, రఫీ చెట్టు ఊడలతో ఊ | య | ల ఊగారు. ఊ | య | ల లోని పాపాయి కిలకిల నవ్వింది.

- లత, మేరి ఏమి ఊగారు? దానిలోని ధ్వనులను పలకండి.
- 'ఊ' ధ్వని వచ్చే పదాలు చెప్పండి.
- పదాలు వినండి 'య' ధ్వనిని గుర్తించండి.

| దయ | మాయ | గయ | లయ |
|---|---|---|---|

- 'ల' ధ్వని వచ్చే పదాలు చెప్పండి.

## చుక్కలను కలుపుతా - చదువుతూ రాస్తా.





## కృత్యాలు చేద్దాం.

చిత్రాల కింద పేర్లు రాద్దాం.

  

.................................... .................................... ....................................

.................................... .................................... ....................................

- చిత్రంలోని అక్షరాలతో వచ్చే పదాలు రాస్తా.




ఉదా: ఊడ, ........., ........., ........., ........., ........., .........



## నేను చదువుతా.

ఊయల ఊడ తల లత గయ లయ ఊట కల



## సృజనాత్మకత : కుందేలుకు దారి చూపుదాం.



# ఋ, ౠ, ఎ, ఏ, ఐ

- చిత్రం పేరు చెప్పండి.






ౠ అక్షరాన్ని గుర్తించండి, గొలుసుతో కలపండి.

ౠ ఐ ఏ ౠ ఒ ౠ ఎ ౠ

ఋ అక్షరానికి వలయాన్ని చుట్టండి.

(ఋ)తువు ఋషి ఋజువు ఋణం ఋగ్వేదము

**కథ విందాం.**

ఒకనాడు ఐలమ్మ, ఐలయ్యలు కొడుకు ఎల్లప్పను తీసికొని ఏలూరు వెళుతున్నారు. ఐలారంలో బస్సు ఆగింది. ఎల్లప్ప ఐస్‌క్రీం కావాలని ఏడిచాడు. ఐలమ్మ జలుబు చేస్తుంది, ఐస్‌క్రీం వద్దు ఏనుగు బొమ్మను కొనుక్కో అన్నది. కాని ఎల్లప్ప ఐస్‌క్రీమే కావాలని మారాం చేసాడు. ఐలయ్య ఐదు రూపాయలతో ఎల్లప్పకు ఐస్‌క్రీం కొనిచ్చాడు. ఎల్లప్ప ఎగిరి గంతేసి ఐస్‌క్రీంను అయిపోయేదాకా తిన్నాడు.

- చిత్రాల పేర్లు చెప్పండి.








- | ఎ | లు | క | అను పదంలో మొదటి ధ్వని ఏమిటి?

పదాలు వినండి 'ఎ' గుర్తించి చెప్పండి.

ఎగురు ఎరువు ఎముక ఎదురు

- | ఏ | ను | గు | అను పదంలో మొదటి ధ్వని ఏమిటి?

పదాలు వినండి 'ఏ' ధ్వనిని గుర్తించి చెప్పండి.

ఏడు ఏమిటి ఏడుపు ఏలకులు

- | ఐ | దు | అను పదంలో మొదటి ధ్వని ఏమిటి?

పదాలు వినండి 'ఐ' ధ్వనిని గుర్తించి చెప్పండి.

ఐస్‌క్రీం ఐరావతం ఐలారం



చుక్కలను కలుపుతా - చదువుతూ రాస్తా.

ఋ ఋ ఋ ఋ ఋ

ఎ ఎ ఎ ఎ ఎ ఎ ఎ

ఏ ఏ ఏ ఏ ఏ ఏ ఏ

ఐ ఐ ఐ ఐ ఐ ఐ ఐ



కృత్యం చేద్దాం.

అక్షరాలు సరిచేసి పదాలు రాయండి.

| | |
|---|---|
| లక ............. | డఊ ........... |
| లఈ ............. | టఆ ............ |
| గఈ ............. | కఈ ............. |



నేను చదువుతా.

ఎర

కల

ఏల



సృజనాత్మకత:

ఒకేరకం పదాలపై కప్పను గెంతించండి.



# ఐదు వేళ్ళ గమ్మత్తు

**విందాం - పాడుదాం - అభినయిద్దాం.**

- శ్రీ. చొక్కాపు వెంకటరమణ



బొటనవేలు బామ్మంట
చూపుడువేలు తాతంట
నడిమివేలు నాన్నంట
ఉంగరంవేలు అమ్మంట
చిటికెనవేలు చెల్లంట
అందరం ఉంటే ఇల్లంట
వేళ్ళన్నీ కలిస్తే చెయ్యంట !



# ప, బ, ం



## విందాం - పాడుదాం - అభినయిద్దాం.



పలకను నేను పలకను నేను
పిల్లలు మెచ్చే పలకను నేను
పలకను నేను లేకుంటే
బలపం రాతలు చెల్లవులే
చదువులస్సలే సాగవులే ॥చదువు॥

బలపం నేను బలపం నేను
పిల్లల చేతిలో బలపం నేను
బలపం నేను లేకుంటే
పలకలో రాతలు సాగవులే
పలక విలువ శూన్యంలే



అరెరే అరెరే పలక బలపం - వాదులాటలు వద్దండి
పలక బలపం ఒకటైతేనే - పదాలు ఎన్నో రాసేస్తాం.
చదువులు బాగా నేర్చేస్తాం - ప్రగతిపథంలో పయనిస్తాం.



- పలక బలపం లోని ధ్వనులను విడివిడిగా చెప్పండి.

'ప' ధ్వని వచ్చే పదాలు చెప్పండి.

పలక పది పరుగు పనస పడవ

'బ' ధ్వనిని గుర్తించి వలయం చుట్టండి.

బడి బలపం బలం బకం తబల గబగబ



చుక్కలను కలుపుతూ - చదువుతూ రాస్తా.

ప ప ప ప ప ప ప

బ బ బ బ బ బ బ

● చిత్రాలు చూసి పేర్లు చెప్పండి. అనుస్వారం (సున్న) ధ్వనిని గుర్తించండి.



● నేను చదువుతా.

ఈగ తల

రమణ పలక

అమల బలపం



చుక్కలను కలుపుతా - చదువుతూ రాస్తా.



కృత్యాలు చేద్దాం.

● కింది అక్షరాలకు 'ం' పెట్టి రాద్దాం.

| బ | ప | ఇ | స | క | గ | ట | అ | ర | త | య | ఉ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| బం | పం | | | | | | | | | | |

● సున్నా చేర్చి కొత్త పదాలు రాస్తూ చదువుదాం.

క____డ బ____డ బ____క బల____

గ____ట ప____ట గ____ప కల____



సృజనాత్మకత :

కింది గడులలోని అక్షరాలను కలిపి పదాలను రాద్దాం.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఇ | ఈ | గ | * | ఊ | య | ల |
| స | * | ఉ | డ | త | * | అ |
| క | ఆ | ప | ల | క | * | ర |
| * | ట | * | బ | ల | పం | క |

ఇసక ................

................ ................

................ ................

................ ................

# సంతను చూద్దాం.

## (క్షేత్ర సందర్శనం)

[ఉపాధ్యాయురాలు పిల్లలను సంతకు తీసుకెళ్ళి, చూపించి తరగతిగది లోకి వచ్చిన తర్వాత పిల్లలను సంతలోని విశేషాలు అడిగి నల్లబల్లపై రాస్తుంది. వాటి గురించి (ఉదా. పండ్లు, కూరగాయలు మొ॥ వాటి పేర్లు రంగులు, రుచులు) సంభాషింపజేస్తుంది.]



# జ, న, ఫ, వ

## విందాం - పాడుదాం.

వనజ పూల జడ వేసుకుంది. అన్న వదినలతో వనభోజనాలకు వెళ్ళింది. అక్కడ వారు రకరకాల ఫలహారాలు తిన్నారు. వదిన చక్కని నగ పెట్టుకుంది. వనంలో సీతాఫలం, రామాఫలం వంటి రకరకాల ఫలాలు తిన్నారు. ఆ రోజంతా ఆటపాటలతో నవ్వుతూ గడిపారు.



- పూలజడ వేసుకున్న దెవరు?
- | వ | న | జ | లోని ధ్వనులను విడివిడిగా చెప్పండి.
- | ఫ | లం | ఫలంలోని ధ్వనులను విడివిడిగా పలకండి.

'వ' ధ్వని వచ్చే పదాలను చెప్పండి.

'జ' ధ్వని వచ్చే పదాలను చెప్పండి.

'న' ధ్వని వచ్చే పదాలను చెప్పండి.



- పదాలు వినండి. 'ఫ' ధ్వనిని గుర్తించి చెప్పండి.

| | | | |
|---|---|---|---|
| ఫణి | సీతాఫలం | రామఫలం | ఫలకం |



చుక్కలను కలుపుతూ - చదువుతూ రాస్తా.

